సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

మంగళవారం 11 మార్చి 2025 , పేజీలు 06

# ఆదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


### ప్రజావాణి దరఖాస్తుల

# పరిష్కారంపై ప్రత్యేక చర్యలు



## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల "సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన అంబటి పద్మ తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తాను గతంలో మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి శిక్షకురాలిగా, రైతు సంఘాల శిక్షకురాలిగా, ఎన్నికల సర్వేలో సైతం పని చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యలపల్లి గ్రామానికి చెందిన బార్ల కాంతమ్మ తాను ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల పోచయ్య తనకు అక్కలపల్లి గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి వచ్చిన తరువాత లావుని పట్టాగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా..2లో )

### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే



విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత ( మిగితా..2లో )

### మట్టిలో మాణిక్యం

# ఈ లక్ష్మణుడు

## -బాడీ బిల్డింగ్ లో ఆణిముత్యం
## -75 కేజీల విభాగంలో మొదటి స్థానాన్ని సొంతం చేసుకున్న తిర్యాణి మండల వాసి

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

మారుమూల ప్రాంతమైన తిర్యాణి మండలంలో జన్మించి అటు ఉద్యోగాలలో రాణిస్తూ ఆయనకు ఉన్న క్రీడలపై మక్కువ వల్ల బాడీ బిల్డింగ్ పై దృష్టి సారించి గతంలో ఎన్నో పోటీలలో జిల్లాతో పాటు మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన తిర్యాణి ఆశ్రమం పాఠశాల వ్యాయామయ ఉపాధ్యాయులు గుండం లక్ష్మణ్ మరో ఘనత సాధించాడు. తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన 75 కేజీల విభాగంలో ప్రథమ



స్థానాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రీడలపై తనకున్న మక్కువతోని ఏదో ఒకటి సాధించాలని సాధన కొనసాగిస్తున్నానని తెలిపారు. గతంలో కూడా బాడీ బిల్డింగ్ పథకాలు సాధించినట్లు తెలిపారు. తన సాధనలో కుటుంబ సభ్యులతో పాటు సహచర ఉద్యోగులు, మండల ప్రజలు తనకెంతో ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్తో పాటు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ,భూ సంబంధిత, అటవీ,వ్యవసాయం,డబల్బెడ్ రూమ్ఇండ్లు, పెన్షన్,రేషన్ కార్డులు వంటి దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 90 దరఖాస్తులు

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు



కలెక్టర్ శ్యామలాదేవి , ఆర్డీఓ వినోద్ కుమార్ వివిధ మండలాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి 90 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యను పరిష్కరించాలని అన్నారు. గ్రీవెన్స్లో జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ మార్చి 10, సూర్య మేజర్ న్యూస్**

మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో మాహిళలు సమాన హక్కులు పొందాలని, క్రీడల్లోనూ వారిది విశేషమైన స్థానం అని అన్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని, మహిళా శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. వివిధ క్రీడా విభాగాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి









రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగం రేవతి తాను అంగన్వాడీ టీచర్ గా పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ క్రమంలో తనకు రావలసిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్,ఆసరా ఫించన్ ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సంబారి అంజయ్య తనకు గల పట్టా భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వెల్లంపల్లి మండలం బూరకుర్ద్ గ్రామానికి చెందిన బియ్యాల నిరోష తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా గ్రామ శివారులోని భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి తమకు అసైన్మెంట్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



---

### ఇంటర్ పరీక్షలను

## పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిషాబాదు,మార్చి 10, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పి. టి. జి. బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని



ఆకస్మికంగా సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శుద్ధమైన త్రాగునీరు, విద్యుత్, వెలుతురు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవలను వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు బస్సులు నడిపించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షణ, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అనుమానస్పద మృతి

**ఇచ్చోడ, మార్చి10,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ప్రభుత్వగిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని లాలిత్య అనుమానస్పదంగా మృతి చెందింది. బజార్హత్నూర్ మండలంలోని మోర్ కండి గ్రామానికి చెందిన లాలిత్య గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువు తుంది. సోమవారం ఉదయం తోటి విద్యార్థులు లేచి పక్కనే పడుకున్న లాలీత్యను లేపగా ఎంతకు లేవకపోవడంతో వెంటనే హాస్టల్





సిబ్బందికి తెలుపగా వెంటనే మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. పోలీసులకు సమాచారం అందచేయగా సీఐ బిమేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం కోసం బోథ్ ఆసుపత్రికి తరలించారు. మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది.

---

### ఈ.వి.ఎం. గోదాము వద్ద పటిష్టమైన రక్షణ చర్యలు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు,మార్చి 10, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈ.వి.ఎం. గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల



అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ.వి.ఎం. యంత్రాలకు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టడం జరుగుతుందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తులం బంగారం పై అసెంబ్లీలో నిలదీస్తా

**దిలావర్పూర్ ,మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో సోమవారం బీజేఎల్పి నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ నమూనా ఇంటికి మార్కెండేయ



ఏక్ నాథ్ ఆలయలతో, పాటు పలు సంఘ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం నగదు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, నగదుతో పాటు తులం బంగారం ఇవ్వకపోతే అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, తక్కల రమణా రెడ్డి, ముత్యం రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జంగం వీరేష్,శైలేశ్వర్, చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సా రెడ్డి, సుధాకర్ రెడ్డి నర్సయ్య ,భూమేశ్, రాజలింగం,నిరంజన్ రెడ్డి, దీక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

### ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టరేట్ భువన సమావేశ మందిరంలో జిల్లా అదనప కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన మాసాడి రాజేశ్వరి తన పట్టా భూమికి కొలతలు జరిపి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీలు తమకు ఎన్.టి.ఆర్. సాగర్ ప్రాజెక్టులో చేపలు పెంచడానికి అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన చాపిడి శంకర్ తన పట్టాభూమి నిషేధిత జాబితాలో ఉన్నందున తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం కర్జవెల్లి గ్రామానికి చెందిన చౌదరి ఓంకార్ దివ్యాంగులకు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన నికోడే లచ్చుంబాయి తాను సాగు చేస్తున్న భూమికి బట్ట మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన నక్కా గజానంద్ తాను రైతు వేదికలో తాత్కాలిక వాచ్మెన్ గా పనిచేసిన కాలానికి జీతం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన దుర్గం శంకర్ తనకు సదరం శిబిరంలో దివ్యాంగుడిగా ధృవపత్రం జారీ చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం డాబా గ్రామానికి చెందిన మురళి మహేందర్ తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువుగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి

**కౌటాల,సూర్య మేజర్ న్యూస్**

సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా నివాళ్ళు అర్పించిన మాలి సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు, సావిత్రి బాయి పూలే మహిళలు ఇంటి గడప దాటని రోజులలో మహిళల కొరకు పాఠశాలలు స్థాపించి మహిళ విద్యార్థినులకు విద్య నేర్పిన మహానీ యురాలు భారత దేశంలో మొట్ట మొదటి



ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదే నందేవ్,మండల ఉపాధ్యక్షుడు సెన్డే నాందేవ్,మండల కార్యదర్శి ఆదే బాబు రావు, మొర్లె సంగీత్ రావు,ఆదే నారాయణ,వాడై ప్రసాద్,ఆదే లక్ష్మన్,గుర్లె గణేష్, గౌత్రే ప్రవీణ్,ఆదే రాజేష్,నిరక్షన్ తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రాలలో

## క్రీడా మైదానాల ఏర్పాటు కృషి

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బేల, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్ :**

మండలములోని కొబ్బయి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను సోమవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల కేంద్రంలలో క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దత్త,మురళీధర్ గణేష్, నవీన్,రాకేష్,రత్నాకర్ రెడ్డి సందీప్, రాము తదితరులు ఉన్నారు.




## నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు

**మందమర్రి, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

నగదు రహిత లావాదేవీల్లో ఆర్థిక సమాచారాన్ని రక్షించుకునేందుకు డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ శాఖ ప్రతినిధులు బిఎల్ రాయుడు, ఎం హరీష్ లు అన్నారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డిజిటల్ చెల్లింపుల యుగంలో మోసాలను ఎలా ఎదుర్కోవాలి, డిజిటల్ చెల్లింపుల వలన ప్రయోజనాలు, నగదు రహిత చెల్లింపులు జరిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డిజిటల్ చెల్లింపులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని, ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ చెల్లింపులు జరిపే దేశాల్లో భారతదేశం మొదటి స్థానమని, ఇందుకు పొదుపు సంఘాల మహిళలు కూడా ముఖ్య కారణమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ నగదు తీసుకెళ్లడంలో అసౌకర్యంతో పాటు అభద్రతను కూడా తగ్గిస్తుందని అన్నారు. విక్రత కస్టమర్ ఇద్దరికీ పారదర్శకతతో పాటు జవాబుదారీ తనాన్ని నిర్ధారిస్తుందని అన్నారు. నగదు రహిత లావాదేవీల ద్వారా డిజిటల్ యుగంలో నూతన అధ్యాయం మొదలైందని, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయ ఉత్పత్తులైన విత్తనాలు, ఎరువులు తదితర అవసరాలకు, మార్కెట్లో అమ్మకం జరిపినప్పుడు డిజిటల్ విధానాల ద్వారానే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు. ఇందిరా క్రాంతి పథం సిసి చారి మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు జరిపేటప్పుడు పాస్ వర్డ్ ల విషయంలో గోప్యత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీబి మందమర్రి శాఖ ఫీల్డ్ అధికారి రాజేష్, కాంగ్రెస్ నాయకులు గందే రామ్ చందర్, రైతులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.




## పల్లెల్లో గుప్పుమంటున్న గంజాయి







**- చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువత - ఆచేతన వ్యవస్థలో జీవితాలు చిద్రం -గమ్యంలేని దారిల మారుతున్న వైనం..! - దూకుడు పెంచిన పోలీసులు అయినా ఆగని అక్రమ వ్యాపారం**

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

ఒకప్పుడు హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితమైన గంజాయి నేడు పల్లెల్లో విచ్చలవిడిగా గంజాయి రవాణా విక్రయాలు వినియోగం జరుగుతున్నాయి. కొందరు అక్రమ వ్యాపారులు గంజాయి విక్రయాలతో లక్షల రూపాయలు గడిస్తున్నారు. యువకులు కళాశాల పాఠశాల విద్యార్థుల లక్ష్యంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు గంజాయిని అలవాటు చేస్తున్నారు. అలవాటుగా మారిన గంజాయి వినియోగం వ్యసనంగా తయారై యువకులు విద్యార్థులు బలి పశు వులుగా మారుతున్నారు.

### మత్తుకు కట్టు బానిసై...

కుటుంబ బంధవ్యాలు విలువల మధ్య పెరగాల్సిన యువత నేడు చెడు సంబంధాలతో మత్తుకు కట్టు బానిసై బంధవ్యాలను బంగారం లాంటి భవిష్యత్తును చెట్లు పుట్ట గట్లు బెల్టు షాపుల మధ్య బీరు బ్రాందీ సీసాలు గంజాయి సిగరెట్లు తాగుతూ కాలం గడుపుతూ సమయాన్ని వృధా చేస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

### చెరువుగట్ల వెంబడి...

తల్లిదండ్రులు జీవిత అనుభవాలు జీవిత సత్యాలు చెప్పిన వినకుండా దోస్తులు పిలిస్తే బయట పనుందని చెరువు గట్ల వెంబడి గంజాయి సేవిస్తూ పొద్దంతా అక్కడే కూర్చుండి బంగారు భవిష్యత్తును చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలు దీనికి తోడు సెల్ఫోన్లతో విచ్చలవిడిగా విష సంస్కృతిని తలకెక్కిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూ యువత ఎంజాయ్ చేస్తూ మత్తుకు చిత్తవుతుంది. విచక్షణ విజ్ఞానం కోల్పోయి ప్రవర్తిస్తున్నారు.

కుటుంబం సమాజానికి ఉపయోగపడాల్సిన యువకుల మేధస్సు మొద్దు వారి మత్తు పానీయాలను శరీరానికి ఎక్కించుకొని నిరుపయోగంగా నిర్జీవంగా బతుకులను ఈడుస్తున్నారు. ఆ చేతన వ్యవస్థలో జీవన విధానాన్ని ఛిద్రం చేసుకుంటున్నారు.

తిర్యాణి మండలానికి చుట్టుపక్కల ఉన్న తాండూర్ ఐబి, కాసిపెట, దేవపూర్, కొందరు అక్రమార్కులు మండలంలోని కొంతమందిని కలుపుకొని గుట్ట చప్పుడు కాకుండా. మండలం నుంచి గంజాయిని సరాఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయి వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే మంచి భవిష్యత్తు ఉన్న యువత మత్తు రొంపిలోకి దిగి వారి జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉంది. యువకుల బానిసత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా దందాను సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి యువత పెడదారి పట్టకుండా నిలుపుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ జరగాలి




**▶ ప్రాజెక్టుల నుండి విడుదల చేసే నీరు వృధా కాకుండా చూడాలి ▶ పంటలు ఎండిపోకుండా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలి ▶ రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో పంట సాగు ▶ సాగునీరు సరఫరా కాలువల ద్వారా చేరని ప్రాంతాలలో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల నష్టాన్ని అధిగమించవచ్చు ▶ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**




**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో నీరు వృధా కాకుండా సమర్థవంతమైన సాగునీటి నిర్మాణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రబీ పంటలను కాపాడే నేపథ్యంలో ప్రాజెక్టుల నుండి విడుదల చేసే నీరు వృధా కాకుండా సమర్థవంతంగా నిర్వహణ జరిగే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ అధికారుల నుండి నివేదిక తీసుకొని విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో పంటలు ఎండిపోకుండా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో పంట సాగు జరుగుతుందని, ఈ నేపథ్యంలో నీటిపారుదల, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని తగ్గించాలని తెలిపారు. సాగునీరు సరఫరా కాలువల ద్వారా చేరని ప్రాంతాలలో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల నష్టాన్ని అధిగమించవచ్చని తెలిపారు. పంటలు ఎండిపోతున్నట్లు ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్లు తక్షణమే స్పందించి సమాచార శాఖ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలిసేలా వివరణ ఇవ్వాలని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాబోయే 10 నుండి 15 రోజులలో నీటిపారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల ప్రణాళిక బద్ధంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యత తీసుకోవాలని, చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించాలని తెలిపారు. కాలువలలో మోటార్లు ఏర్పాటుచేసి నీటి దుర్వినియోగం జరగకుండా ఆయా ప్రాంతాలలో తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఏర్పడే సాగునీటి ఇబ్బందులను పరిశీలించాలని, పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలతో పాటు ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.


ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని, పంటల సాగును కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్టుల నుండి విడుదల చేసే వ్యక్తి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సాగునీటి వనరులను వినియోగించుకుని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే విధంగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### యాసంగి పంటలకు సాగునీటిని సమర్థవంతంగా

# అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**





**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** యాసంగి పంటలకు సాగునీటిని సమర్థవంతంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదు నుండి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా పై వ్యవసాయ, నీటిపారుదల శాఖల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తం కుమార్ రెడ్డిల తో కలిసి సీఎస్ జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని సమయానికి అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, ప్రాజెక్టుల నీటి నిల్వలు, కాలువల ద్వారా నీటి విడుదల, రిజర్వాయర్ల పరిస్థితి, తదితర అంశాలపై జిల్లాల వారీగా అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పి ఉపేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ ఈ రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ విజేతకు సన్మానం

**మందమర్రి, మార్చ్ 10, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ బాడీ బిల్డింగ్ 70 కిలోల విభాగంలో మొదటి బహుమతి సాధించిన అక్షయ్ ని మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ లో తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి సుమారు వంద మందికి పైగా పోటీలో పాల్గొనగా మందమర్రి పట్టణానికి చెందిన అక్షయ్ 70 కిలోల విభాగంలో మొదటి బహుమతి సాధించిన సందర్భంగా సోమవారం మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, బియ్యపు రవికిరణ్ యాదవ్ మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్చార్జిలు సురేందర్, అన్వేష్, పసునూటీ రాము, మణిదీప్, చింటూ, ఆంజనేయులు తదితర యువ నాయకులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ సభ్యుల అండ

**మందమర్రి, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని దీపక్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన వడ్లూరి శంకర్ కు యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు నిత్యవసర సరుకులు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ శంకర్-విజయలక్ష్మి దంపతులకు కూతురు, కొడుకు సంతానం కాగా కూతురు మరుగుజ్జుతనంతో వికలాంగురాలు కాగా, కుటుంబ పెద్ద శంకర్ కు ఇటీవల బిపి ఎక్కువై చిన్న మెదడుకు సర్జరీ కాగా, కుడి కాలు, కుడిచెయ్యి పక్షవాతం రావడంతో నడవలేని పరిస్థితి ఉందని, శంకర్ తల్లి వృద్ధురాలు కావడంతో మంచానికే పరిమితం కాగా కుటుంబ పోషణ భారం శంకర్ భార్య విజయలక్ష్మిపై పడటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న యూత్ ఫర్ సొసైటీ సంస్థ సభ్యులు బాధిత కుటుంబానికి నెలకు సరిపడా సరుకులను అందించారు. ఎవరైనా దాతృత్వం కలిగిన దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి ఏదో రకంగా సహాయం చేయాలని యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాయబారపు కిరణ్, సురేందర్, ఓజ్జ గణేష్, చోటు, మహేష్, అన్వేష్, చింటూ, కిరణ్, బన్నీ, శరత్ కుమార్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.



# చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యం

**- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :** చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువ అవుతున్నాయని, ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సోమవారం సాయంత్రం డాక్టర్ బి. ఆర్. అంబెడ్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి. ఎస్. ఎస్. పి. డి. సి. ఎల్ సి. యం. డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్. పిలు, వ్యవసాయ శాఖాధికారులు, విద్యుత్ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయన సూచించారు. యాసంగి పంటకు సాగు నీరు చివరి ఆయకట్టు వరకు అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతరాలు లేవని అన్నారు.

వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో నిజనిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్రచారం సత్య దూరమన్నారు. ఇటువంటి విషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామన్నారు.

ఈ విడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్‌డిఓ. వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జ్యోతి సావిత్రిబాయి పూలే

# వర్ధంతి వేడుకలు

**- సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు**



**కాగజ్ నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద సావిత్రి బాయి వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ పటేల్ హన్మంతు అధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ విద్యా ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి మనదేశంలో మొట్టమొదటిసారిగా విద్యా పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణి చీకట్లో మగ్గుతున్న మహిళల స్వేచ్ఛకు పూలదారులు వేసిన వీర వనిత ఆమె అని కొనియాడారు. మహిళా కనీస హక్కులను కాలరాస్తుంటే ఉద్యమ ప్రభాత ప్రగతిశీల నారి ఎన్నో అవమానాలను ఎదుర్కొని, అసమానాతలను అధిగమించి, సామరస్యతను నెలకొల్పిన మహిళా మూర్తి సావిత్రి బాయి పూలే అని ఆయన అన్నారు. పితృసామస్యతను వ్యతిరేకించి స్త్రీ అభ్యున్నతికి పాటు పడ్డ మహిళా చైతన్య దీపిక స్త్రీ జాతికే ఆణిముత్యం సావిత్రి బాయి పూలే అని అన్నారు. భావితరాల స్త్రీమూర్తులకు ఆదర్శ మహిళా మణి స్ఫూర్తి ప్రదాత అలాంటి గొప్ప ఆదర్శ మొదటి ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే అని తెలిపారు. సావిత్రి బాయి పూలే ఆదర్శాలను అనుసరించాలని ఆశయాలను సాధించాలని మాలి సంఘం నాయకులను మాలి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుర్లె శ్రీనివాస్ గ్రామ పటేల్ వశాకే హన్మంతు గ్రామ పెద్ద రామయ్య, శ్రీనివాస్ విశ్రాంత ఉద్యోగులు గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కొరకుఆసిఫాబాద్ జిల్లాకు 200కోట్లు మంజూరు

**కాగజ్ నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ భవన నిర్మాణాల కొరకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం రెండు వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుక బడ్డ ఆదివాసీ జిల్లా అయిన కొమురం జిల్లాకు నిధులు మంజూరు చేయడం శుభ పరిణామమని, వీటి నిర్మాణం సువిశాలమైన స్థలంలో ప్రపంచ మేటి విద్య సంస్థలను తలదన్నే విధంగా నిర్మితమవుతాయని, ఈ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు కావడం పట్ల విద్యార్థులు, విద్యావంతులు, జిల్లా ప్రజలందరూ తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# బెల్లంపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ విజేత సన్నీ బాబు క్యాపిటల్స్

**బెల్లంపల్లి, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్:** మొట్ట మొదటిసారిగా బెల్లంపల్లి పట్టణంలో ఐపీఎల్ తరహాలో హరీష్ మెమోరియల్ క్రికెట్ క్లబ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి అంజనిపుత్ర ఎస్టేట్స్ అండ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, మల్లికార్జున హాస్పిటల్స్ నిర్వాహకులు కారుకూరి రామచందర్, డాక్టర్. శ్రీనివాస్ గోపతి సహకారంతో బెల్లంపల్లి పట్టణంలోని ఎఎంసి క్రీడా మైదానంలో గత నెల ఫిబ్రవరి 23 బెల్లంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. మార్చ్ 9 ఆదివారం సాయంత్రం ఫైనల్ క్రికెట్ మ్యాచ్ అట్టహాసంగా ముగిసింది. మొత్తం 14 ఫ్రాంచిస్ లకు సంబంధించిన జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ లో సన్నీ బాబు క్యాపిటల్స్ విజయం సాధించింది. ఫైనల్‌లో విజయం సాధించిన సన్నీ బాబు క్యాపిటల్స్ జట్టుకి గుర్రాల శ్రీధర్, అంజనీపుత్ర ఎస్టేట్స్ అండ్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున లక్ష రూపాయిలు అందచేశారు. రన్నర్ జట్టుకి డాక్టర్ శ్రీనివాస్ గోపతి మల్లికార్జున హాస్పిటల్స్ తరఫున 50వేల రూపాయిలు అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సన్ని బాబు సారధ్యంలో సన్నీ బాబు క్యాపిటల్స్ జట్టు ఆడిన 8 మ్యాచులలో వరుస విజయాలతో దూసుకెళ్లి ఫైనల్లో బూడిది గడ్డ బ్లాస్టర్ జట్టుపై విజయం సాధించి బెల్లంపల్లి ప్రీమియర్ లీగ్ లో రికార్డ్ సృష్టించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మల్లికార్జున హాస్పిటల్స్ నిర్వాహకులు శ్రీనివాస్ గోపతి, హరీష్ మెమోరియల్ క్రికెట్ క్లబ్ నిర్వాహకులు నల్లవెల్లి అనిష్ ,లింగంపల్లి శివ, సాయి కృష్ణ, టోర్నమెంట్ నిర్వహించుకోవడానికి సహకరించిన స్పాన్సర్స్, ఫ్రాంచిస్ ఓనర్స్, పాల్గొన్నట్లు ఓ ప్రకటనలో తెలియజేశారు.




## హెూరాహెూరీగా విడిసి ఎన్నికలు

**బోథ్, మార్చ్ 10,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ విడిసి ఎన్నిక హెూరాహెూరీగా సాగింది అధ్యక్ష పదవికి నలుగురు నామినేషన్ వేయగా ఒకరు ఉపసంహరణ అయ్యారు ముగ్గురు బరిలో ఉండగా అందులో 36 కులసంఘ సభ్యుల నుండి ఇద్దరి చొప్పున 76 ఓట్లు ఉండగా అందులో 73 ఓట్లు పోల్ అయాయ్యి అందులో పోతన్న కి 37 ఓట్లు,రాము కి 35 ఓట్లు వచ్చాయి మరో అభ్యర్థికి ఒక ఓటు వచ్చింది. అలాగే ప్రధాన కార్యదర్శి కి ,కోశాధికారి కి ఒక్కో నామినేషన్ వచ్చింది ప్రధాన కార్యదర్శి గ సాయి నాథ్ గౌడ్,కోశాధికారి గా రమాకాంత్ ఎన్నిక అయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఈ ఎన్నికను సమర్ధవంతంగా నిర్వహించినందుకు ఎన్నికల కమిటీకి సభ్యులు సన్మానం చేశారు. నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గంకి ఎన్నికల హడక్ కమిటీ సన్మానం చేశారు.

## సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు

**వాంకిడి, మార్చి 10 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని మాలి సంఘ భవనంలో సోమవారం మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించిన ప్రముఖులు,సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన కృషి అమూల్యమని ప్రశంసించారు. భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తోడుగా, మహిళల విద్య కోసం అనేక పాఠశాలలను స్థాపించిన గొప్ప సంఘసంస్కర్తగా ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాంకిడి ఎస్ఐ ప్రశాంత్, మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్నులే నారాయణ, మాలి మహా సంఘం జిల్లా అధ్యక్షుడు గురునులే మేంగాజి, మండల అధ్యక్షుడు వాడై బాబురావు,వివిధ సంఘాల నాయకులు అశోక్ మహెూల్కర్, జయరాం ఉప్రే, ప్రశాంత్, విలాస్, విజయ్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల పరిష్కారానికి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**మందమర్రి, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్:** మందమర్రి మండలంలోని గ్రామాలలో నెలకొన్న భూ తగాదాల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో భూ వివాదా సమస్యలు పరిష్కారం కాక అవస్థలు పడుతున్న మండలంలోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మండలంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎస్ హెచ్ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ ల ఆధ్వర్యంలో భూ తగాదాల పరిష్కారాలకు ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని భూ బాధిత రైతులు సద్వినియోగపరుచుకోవాలని తహసిల్దార్ సూచించారు. బాధితుల అర్జీలను స్వీకరించి, అట్టి ఫిర్యాదులను తప్పని సరిగా విచారణ చేసి, పరిశీలించి చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, అర్జిదారులు పాల్గొన్నారు.

### టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో

## మహిళలకు నారీశక్తి పురస్కారాలు

**మందమర్రి, మార్చ్ 10, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నారీశక్తి పురస్కారాలు అందజేశారు. సంస్థ నిర్వహుకుడు సునార్కర్ రాంబాబు నేతకాని అధ్యక్షతన టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్, సమిష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వల్లభాపూరపు సూర్యనారాయణ, పున్నమ్మ గార్ల జ్ఞాపకార్థంగా సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించి నారీ శక్తి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెంబర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రం డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ లు పాల్గొని పున్నమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ పిహెచ్సి మందమర్రి వైద్యురాలు సి మానస, పల్లె దావఖన మెడికల్ అధికారి వైద్యురాలు పి భవాని, మహిళ కానిస్టేబుల్ పి సౌజన్య, ఎం అశ్విత, బ్యూటీ ట్రైనర్ గడ్డం మానస, కూచిపూడి నృత్య గురువు గట్టు శ్రావణి, వ్యాపార వేత్త బత్తుల సుజాత, పిఈటి శివాని తదితరులు నారీశక్తి పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం లేదని, ఈ సృష్టిలో అన్నిటికీ మూలమైనది స్త్రీ మాత్రమేనని సమాజంలో స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించాలని పురుషులతో సమానంగా అవకాశాలు పొందాలని వారు అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకుంటున్నారని సమాజ కట్టుబాట్ల వల్ల ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలకు డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే వంటి వారు మహిళలలో చైతన్యం నింపారని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మొట్టమొదటి మహిళా డాక్టర్ గా విశేష సేవలందించిన డాక్టర్ ఆనందీబాయి జోషి, అంతరిక్ష ప్రయాణం చేసిన కల్పనా చావ్లా, తొలి మహిళా ఐపీఎస్ అధికారిణిగా కిరణ్ బేడీ తదితరులు కూడా మహిళా లోకానికి ఆదర్శప్రాయులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సతీష్, రాగిడి రామిరెడ్డి, అసిస్టెంట్ మాస్టర్ సాయి (నటరాజ) తదితరులు పాల్గొన్నారు.

## మీ గ్రామానికి నేనే వస్తా...... త్వరలోనే మీ సమస్యలు తీరుస్తా......... బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి గ్రామంలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లగా అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి తొందరగానే మీ గ్రామానికి వస్తాను మీ సమస్యలను పరిష్కరిస్తాను చెప్పడం జరిగింది.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఇచ్చోడ, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని



మండల వీడిసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. కేంద్రంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర శనివారం చలివేంద్రము ప్రారంభించారు. ఎండాకాలం దృష్ట్యా వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. సామాజిక కార్యకర్త నిమ్మల సంతోష్ రెడ్డి, వీడీసీ ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్, నాగేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరించి ఉసురుమనిపించిన (పసుపు)పచ్చ బంగారం ధరలు

**లక్ష్మణచందా,మార్చి10,సూర్య మేజర్ న్యూస్.**

రైత్తన్నలు పసుపుపంటను తల్లి పంటగా పిలుస్తుంటారు. అలాంటి పసుపుపంట రైతులను ఊరించి ఉసురుమనిపించింది. గిట్టుబాటు బాటు



ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారు. గత సంవత్సరం రూ.15000 నుండి రూ.17000 ఉండటం, నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ లో కేంద్రం పసుపు బోర్డు ప్రకటనతో ఈ సారి రైతులు అప్పుచేసి మరి విత్తనం, ఎరువులు, మందులు వాడి అధిక విస్తీర్ణం లో పసుపు పంటను సాగు చేసారు. కానీ ఈ సారి 8000?నుండి 9500? మధ్య ఉండటంతో రైతులు చాలా నష్టపోతున్నారు. నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా, మామడ, సారంగాపూర్, దిలావర్పూర్ మండలాల్లోని రైతులు పసుపు పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేస్కొని, పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు

**చింతలమానేపల్లి, మార్చి 10, సూర్యా మేజర్ న్యూస్**

మండలం డబ్బా బారెగుడ గ్రామంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సంధర్భముగా మాలికుల మండల అధ్యక్షులు, అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భముగా చింతలమానేపల్లి మండల అధ్యక్షులు నికోడె బాపురావు మాట్లాడుతూ భారత స్త్రీ జాతికి విధ్యను ప్రధానం చేసి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలేబి సావిత్రిబాయి పూలే దంపతులకు భారత రత్న ఇచ్చి గౌరవించాలని కోరారు. గత ప్రభుత్వం లా కాకుండ ఇప్పుడున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలి కులాస్తుల స్తితి గతులు గుర్తించి మాలిలను ఎస్టి లలో చేర్పించి సరైన న్యాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నికోడె బాపురావు, గ్రామ పెద్దలు, యువకులు, మహిలలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ సందర్భంగా నారీ రత్న అవార్డు అందుకున్న ఎర్రవల్లి మెర్సీ రాణి

**రామకృష్ణాపూర్, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలు అందించిన 100 మంది మహిళలకు నారీ రత్న ఉమెన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డు 2025 పురస్కార్ అవార్డుకి ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణనికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి క్లాసికల్, ఫోక్ డాన్స్ యందు నారి రత్న అవార్డు ఆశీస్సు స్టూడియో విజయవాడ లో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మెర్సీ రాణి మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన సమాజ శ్రేయస్సు కోసం వారిలో ప్రేరణ కలిగించే విధంగా నిరంతరం పాటు పాడడం జరుగుతుందని తెలిపారు. సమీక్ష అర్ట్స్ అకాడమీ లో చదువుతోపాటు వివిధ రంగాల్లోకి ముందుకు తీసుకెళ్తూ నేషనల్ ఇంటర్నేషనల్ లెవెల్స్ వరకు పిల్లలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తిమండ ప్రతాప్ కుమార్ సి.ఇ.ఓ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్. కొల్లి రమావతి అంతర్జాతీయ సమన్వయ కర్త జాతీయ కన్వీనర్. కట్ల భాగ్యలక్ష్మి రాష్ట్ర మహిళ జిల్లా అధ్యక్షురాలు.